క్లుప్తంగా

అర్హులందరికీ పింఛన్‌ల మంజూరు



తిమ్మరాజుపేటలో పింఛన్ అందజేస్తున్న బీసీ సెల్ మండల అధ్యక్షుడు జగన్

మునగపాక: అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్‌లు అందజేస్తున్నామని బీసీ సెల్ మండల అధ్యక్షుడు కాండ్రేగుల జగన్ అన్నారు. మండలంలోని తిమ్మరాజుపేటలో గురువారం పింఛన్‌లు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో మేలు జరుగుతుందన్నారు. వలంటీర్ల ద్వారా తెల్లవారునే పింఛన్‌లు అందజేస్తున్నామన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలన్నారు.

తహసీల్దార్‌కు వీడ్కోలు సత్కారం



తహసీల్దార్ వీడ్కోలు సభలో మండల రెవెన్యూ సిబ్బంది

ఎస్.రాయవరం : ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణమని తహసీల్దార్ కె.విజయ్‌కుమార్ అన్నారు. ఎస్.రాయవరం మండలం నుంచి శ్రీకాకుళం జిల్లా సోంపేట మండలానికి బదిలీ అయిన తహసీల్దార్‌కి కార్యాలయ సిబ్బంది వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. సుమారు 8 నెలలు సిబ్బందికి అనువైన సూచనలు ఇస్తూ పనిచేసిన తహసీల్దార్ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్యామ్‌కుమార్, సర్వేయర్ త్రిమూర్తి, ఆర్ఐ వినయ్, వీఆర్వోలు, బీఎల్‌వోలు ఉన్నారు.

రైతులకు నూనెగింజల విత్తనాల పంపిణీ



రైతులకు విత్తనాలు అందజేస్తున్న అరబుపాలెం సర్పంచ్ శ్రీనివాసరావు

మునగపాక : ఎస్‌బీఐ ఫౌండేషన్ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అరబుపాలెం సర్పంచ్ బొడ్డేడ శ్రీనివాసరావు కోరారు. అరబుపాలెంలో ఎస్‌బీఐ ఫౌండేషన్ ద్వారా వంద మంది రైతులకు పొద్దు తిరుగుడు, నువ్వు విత్తనాలను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజన్‌లో రైతులకు అవసరమయ్యే విత్తనాలు ఉచితంగా అందజేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో విశాఖ డెయిరీ మాజీ డైరెక్టర్ గంగాధర్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

పాయకరావుపేట : పట్టణంలో గల 33/11 కె.వి విద్యుత్ ఉపకేంద్రంలో తాండవ చక్కెర కర్మాగారం వద్ద నున్న ఫీడర్‌లో మరమ్మతుల కారణంగా శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఈఈ కె.రాజశేఖర్ తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. దుర్గాకాలనీ, ఇందిరాకాలనీ, అంబేద్కర్ కాలనీ, ఎల్‌టీ కాలనీ, పీఎల్ పురం గ్రామాల్లో అంతరాయం ఏర్పడుతుందన్నారు.

మల్లవరంలో ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ



మల్లవరంలో ఆరోగ్యశ్రీ కార్డులు అందజేస్తున్న సర్పంచ్ పిన్నమరాజు వాసు

అచ్యుతాపురం : మండలంలోని మల్లవరంలో ఆరోగ్యశ్రీ కార్డులను సర్పంచ్ పిన్నమరాజు వాసు చేతుల మీదుగా గురువారం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్య రక్షణకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చందక శివ, బత్తిన పెదరమణ, పి.ఎస్ రమణ, కె.సంజీవి పాల్గొన్నారు.

రబీ వరికి... తీరిన సాగునీటి కష్టాలు

- శారదా నదిలో పుష్కలంగా నీరు
- రబీ వరి సాగు పనుల్లో అన్నదాతలు



కట్టుబోలు సమీపంలో శారదా నదిలో నీరు



మురకాడ సమీపంలో రబీ వరి నాట్లు



కోటవురట్లలో కమ్ముకున్న పొగమంచు

రాంబిల్లి : రబీ వరి సాగుకు సాగునీటి కష్టాలు తప్పాయి. శారదా నదిలో పుష్కలంగా నీరు ప్రవహిస్తోంది. దీంతో ఈ ఏడాది రబీ వరి సాగు చేసే రైతులు సాగునీరు కోసం ఇబ్బందులు పడే అవకాశాలు లేవు. గత ఏడాది రబీ సీజన్‌కు సాగునీరు సమస్య లేకుండా పోయింది. వేసవి కాలంలోనూ గత ఏడాది శారదా నదిలో నీరు ప్రవహించింది. ఈ ఏడాది కూడా శారదా నదిలో నీరు ప్రవహిస్తుండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దిమిలి, కుమ్మరాపల్లి, మత్రిపాలెం, రజాల తదితర గ్రామాల పరిధిలో రబీ వరి సాగు జరుగుతుంది. ఇప్పటికే పలుచోట్ల వరి నాట్లు పూర్తి కాగా పలుచోట్ల వరినాట్లు పనులు జరుగుతున్నాయి. అయితే మిచాంగ్ తుపానుతో పలుచోట్ల నారుమడులు పూర్తిగా దెబ్బతిన్నాయి. దీంతో ప్రభుత్వం ఆర్‌బీకేల ద్వారా 80 శాతం రాయితీతో వరి విత్తనాలను సరఫరా చేసింది. రైతులు ఈ విత్తనాలను సద్వినియోగం చేసుకుంటున్నారు. ఈ విత్తనాలతో వచ్చిన నారును రైతులు పెంచుతున్నారు. మరో వారం, పది రోజుల్లో ఈ నారును నాట్లు వేయనున్నారు. ఆర్‌బీకేల ద్వారా రైతులకు ఎరువులు సరఫరా చేస్తామని అలాగే రైతులకు పొలం బడి కార్యక్రమాలు ద్వారా రైతులకు అవసరమైన సాగు – ఎరువుల యాజమాన్య పద్ధతులను వివరిస్తామని ఏవో సుమంత తెలిపారు.

పొగమంచుతో జీడికి ముప్పు

కోటవురట్ల : మైదానంలో మంచుపోటు జీడిరైతులను కలవరపరుస్తోంది. సంక్రాంతి వెళ్లాక మంచు తీవ్రత పెరిగింది. మంచుతో పాటు చలిగాలులు కూడా వీస్తున్నాయి. దీంతో పొగమంచు దట్టంగా అలుముకుంటోంది. ప్రస్తుతం జీడి, మామిడి తోటలు పూత దశలో ఉన్నాయి. పిందె కట్టే దశలో ఈ పొగమంచుతో పూత మాడిపోతుందని, పిందె కూడా రాలిపోయే ప్రమాదం ఉందని చెబుతున్నారు. మండలంలో సుమారు 3 వేల హెక్టార్లలో మామిడి, జీడి తోటలు ఉన్నాయి. ఎక్కువ మంది రైతులు జీడితోటల ఆదాయంతో జీవనం సాగిస్తారు.

పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం



వెంకటాపురంలో డస్ట్‌బిన్‌లను అందజేస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తిరాజు

రాంబిల్లి : పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యపడుతుందని ఎమ్మెల్యే యు.వి. రమణ మూర్తిరాజు(కన్నబాబు)అన్నారు. వెంకటాపురంలో గురువారం ఆయా గ్రామస్తులకు డస్ట్‌బిన్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చెత్తను రోడ్లపై వేయకుండా డస్ట్‌బిన్‌లలో వేయాలన్నారు. ఈ చెత్తను సంపద తయారీ కేంద్రాలకు తరలించి ఎరువులు తయారు చేసి విక్రయించడం ద్వారా వచ్చే ఆదాయం పంచాయతీ అభివృద్ధికి ఉపయోగపడుతుందన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా వుంచేందుకు అందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ, ఎంపీపీ జి.శిరీషశ్రీనుబాబు, జెడ్పీటీసీ నాగరాజు, సర్పంచ్ తాతబ్బాయి పాల్గొన్నారు.

వైద్య సేవల్లో ఫిర్యాదులకు తావివ్వొద్దు



హెచ్‌డీఎస్ సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ తదితరులు

ఎస్.రాయవరం : ప్రభుత్వాసుపత్రి వైద్యులు, సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం చూపకుండా రోగులకు మెరుగైన సేవలందించాలని ఎంపీపీ కోన లోవలక్ష్మి అన్నారు. సర్వసిద్ధి పీహెచ్‌సీలో గురువారం ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వాస్పత్రిలో అవసరమైన మరిన్ని మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ఎప్పటికప్పుడు నిధులు కేటాయిస్తుందన్నారు. అయితే గ్రామాల నుంచి సిబ్బంది తీరుపై ఫిర్యాదులు తరచూ వస్తున్నాయన్నారు. వైద్యాధికారి సిబ్బందిని నిత్యం పర్యవేక్షించి విధులు సక్రమంగా నిర్వర్తించేలా చూడాలన్నారు. తీరు మార్చుకోని సిబ్బంది ఉంటే కమిటీ దృష్టికి తీసుకు వస్తే ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు. సీఎం జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు పెద్ద పీట వేస్తుందని తెలిపారు. గ్రామాల్లో నిర్వహించిన మొదటి విడత సురక్ష ప్రత్యేక ఆదరణ చూసి, రెండో విడత సురక్ష కార్యక్రమాలు ప్రవేశపెట్టిందన్నారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు తీర్మానాలు చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి శక్తిప్రియ, జెడ్పీటీసీ కాకర దేవి, వైస్ ఎంపీపీ గోవిందు, పలు గ్రామాల సర్పంచ్‌లు గణేష్, సత్యం ఉన్నారు.

గౌరీ పరమేశ్వరుల ఉత్సవ కరపత్రాల ఆవిష్కరణ



గౌరీ పరమేశ్వరుల ఉత్సవ కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తిరాజు

మునగపాక : మునగపాకలో ఈ నెల 3న జరగనున్న గౌరీ పరమేశ్వరుల ఉత్సవాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే రమణమూర్తిరాజు(కన్నబాబు)కోరారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను ఆయన గురువారం సాయంత్రం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ స్నేహపూర్వ వాతావరణంలో ఉత్సవాన్ని నిర్వహించాలన్నారు. అందరినీ కలుపుకొని ఉత్సవంలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా ఉత్సవ కమిటీ చర్యలు తీసుకోవాలన్నారు. డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ, ఉత్సవ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు పెంటకోట ఆదినారాయణ, ఆడారి అప్పలనాయుడు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో టెన్త్ మోడల్ పేపర్ విడుదల



విద్యార్థులకు మోడల్ పేపరును విడుదల చేసిన ఉపాధ్యాయులు

పాయకరావుపేట : మండలంలో గల ఎస్.నర్సాపురం పాఠశాల్లో 10వ తరగతి విద్యార్థులకు మోడల్ పేపర్‌ను విడుదల చేయడం జరిగిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.రమణ తెలిపారు. మోడల్ పేపరును పాఠశాల హెచ్ఎం ఝాన్సీ, యుటీఎఫ్ జిల్లా కోశాధికారి రాజేష్ చేతుల మీదుగా విడుదల చేయడం జరిగిందన్నారు. మండలంలో ఆయా పాఠశాలల్లో 500 మంది విద్యార్థులకు మోడల్ పేపర్లు అందించి పరీక్షలు నిర్వహించినట్టు తెలిపారు.

నేటి నుంచి మండలాల పర్యటన



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు బొలిశెట్టి గోవిందరావు

ఎస్.రాయవరం : సీఎం జగన్‌మోహన్‌రెడి సిద్ధం సమావేశంతో కార్యకర్తలను ఎన్నికలకు సిద్ధం కావాలన్నారని మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు బొలిశెట్టి గోవిందు అన్నారు. అడ్డురోడ్డు పార్టీ క్యాంపు కార్యాలయం వద్ద గురువారం మండల నాయకులతో, కార్యకర్తలతో సమావేశమయ్యారు. శుక్రవారం నుంచి మండలంలో పలు గ్రామాల్లో పాయకరావుపేట ఇన్‌చార్జ్ కంబాల జోగులు జేవీపాలెం నుంచి పర్యటన ప్రారంభిస్తామన్నారు. ఆయా గ్రామాల నాయకులు చెప్పిన సమయానికి అందుబాటులో ఉంటూ పర్యటన విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోన లోవలక్ష్మి, జెడ్పీటీసి కాకర దేవి, జిల్లా కమిటీ కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ బోడిపల్లి అప్పలరాజు, యూత్ కమిటీ అధ్యక్షుడు నల్లపరాజు వెంకటరాజు, సర్పంచ్‌లు కర్రి సత్యనారాయణ, ధూళి శ్రీనుబాబు, శానాపతి శ్రీరాములు, కొప్పిశెట్టి సత్యం, పాలపర్తి పాపారావు, వమ్మవరం ఎంపీటీసీ బాలం సూరిబాబు, మైలపల్లి శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు వెదుళ్ల బంగారి, అద్దేపల్లి బొజ్జన్న, గుర్రం నానాజీ, పోచిన నరేష్, వియ్యపు వరహాలు, దారబోయిన రాము, పుట్టా సుధాకర్, మధువర్మ, శిగటాపు జోగిరాజు, కాసెపు అప్పన్న, వెలగా శ్రీనువాసరావు పాల్గొన్నారు.

కిడ్నీ రోగికి పింఛను అందజేత



కిడ్నీ పింఛనును అందజేస్తున్న దృశ్యం

అచ్యుతాపురం: మండలంలోని దోసూరు ఎస్సీ కాలనీకి చెందిన జల్లూరి తాతబాబుకు కిడ్నీ వ్యాధి పింఛను కింద 10 వేల రూపాయలను కో ఆప్షన్ జెడ్పీ సభ్యుడు నర్మాల కుమార్ చేతుల మీదుగా గురువారం అందజేశారు. గండి రాజు, జాగారపు అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ



విద్యార్థులకు సామగ్రిని అందిస్తున్న చారిటబుల్ సభ్యులు

పాయకరావుపేట : మండలంలో గల ఎస్.నర్సాపురం పాఠశాల్లో విద్యార్థులకు ప్లాంకులు, పెన్నులు పంపిణీ చేసినట్టు సమరసత సేవా ఫౌండేషన్ ప్రతినిధి నీలాపు వెంకటరెడ్డి తెలిపారు. దానధర్మ చారిటబుల్ ట్రస్టు సహకారంతో పాఠశాలలో విద్యార్థులకు ప్లాంకులు, పెన్నులతో పాటు హనుమాన్ చాలీసా పుస్తకాలు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎం.గోపి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు



మునగపాక ఇందిరమ్మ కాలనీలో బోరు పనులను పరిశీలిస్తున్న సర్పంచ్ అప్పారావు

మునగపాక : మునగపాక ఇందిరమ్మ కాలనీలో తాగునీటి అవసరాల కోసం మంచినీటి బోరును గురువారం అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ దిమ్మల అప్పారావు మాట్లాడుతూ పారిశుధ్యం, తాగునీరు, వీధి దీపాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. వార్డు సభ్యుడు దాడి పోలీసు, కాలనీ వాసులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

4న సాగర సంగ్రామ దీక్ష



గోకివాడలో గోడపత్రికను ఆవిష్కరిస్తున్న వెంకటపతిరాజు తదితరులు

రాంబిల్లి : సీపీఎస్ రద్దు కోరుతూ ఈ నెల 4న విశాఖపట్నంలో నిర్వహించే సాగర సంగ్రామ దీక్షను విజయవంతం చేయాలని ఏపీటీఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి వెంకటపతిరాజు కోరారు. దీనికి సంబంధించిన గోడపత్రికను గురువారం ఆయన గోకివాడలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భానుమూర్తి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు త్రినాథరావు, అనకాపల్లి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ధర్మారావు, దుర్గాప్రసాద్ పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమష్టిగా పనిచేసి జయకేతనం ఎగురవేయాలి



పెంటకోట పార్టీ నాయకులను కంబాల జోగులకు పరిచయం చేస్తున్న చిక్కాల రామారావు

పాయకరావుపేట : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో అందరం కష్టపడి పనిచేసి వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి చేద్దాం అని నియోజకవర్గ సమన్వయకర్త కంబాల జోగులు అన్నారు. గ్రామాల్లో నాయకులు పరిచయ కార్యక్రమాల్లో భాగంగా గురువారం పెంటకోట గ్రామానికి విచ్చేశారు. ఉమ్మడి జిల్లాల వ్యవసాయ సలహా మండలి చైర్మన్, పార్టీ మండల అధ్యక్షుడు చిక్కాల రామారావు స్వగృహంలో గ్రామ నాయకులతో పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సమన్వయకర్త కంబాల జోగులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. విద్యార్థులకు అమ్మ ఒడి, రైతులకు రైతు భరోసా, మహిళలకు కాపునేస్తం, నేతన్ననేస్తం, ఈబీసీ నేస్తం, చేయూత, ఆసరా వంటి బృహత్తరమైన సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారన్నారు. నాడు నేడు ద్వారా పాఠశాలలను అభివృద్ధి చేసి, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేశారన్నారు. విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియంతో పాటు విదేశీ విద్యకు కూడా ఆర్థిక సాయం అందిస్తున్నారన్నారు. ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా వుండాలన్న సంకల్పంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అవసరమైన రోగులకు మెరుగైన వైద్యం కోసం కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం అందించడం కోసం 25 లక్షల రూపాయలు వరకు ఖర్చు చేస్తుందన్నారు. 3 వేల రోగాలకు ఆరోగ్య శ్రీ సేవలు వర్తించడం జరుగుతుందన్నారు. సంక్షేమం, అభివృద్ధి యథా ప్రకారం కొనసాగాలంటే మనంతరం మరలా పార్టీ విజయానికి కృషి చేసి మరలా జగన్‌మోహన్‌రెడ్డినే గెలిపించుకోవాలన్నారు. నియోజకవర్గ ప్రజలకు తాను అన్ని విధాలుగా అందుబాటులో ఉంటానన్నారు. అనంతరం గ్రామంలో నాయకులను చిక్కాల రామారావు పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఇసరపు పార్వతీ తాతారావు, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్‌లు చేపల నాగమణి తాతాజీ, చిక్కాల బాబు, నాయకులు పల్యేల తాతారావు, చేపల దేవుడు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తికి సూర్యనారాయణ సేవలు ఎనలేనివి



సూర్యనారాయణ దంపతులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తిరాజు

రాంబిల్లి : ఉపాధ్యాయునిగా ఎన్.వి.సూర్యనారాయణ చేసిన సేవలు మరువరానివని ఎమ్మెల్యే రమణమూర్తిరాజు(కన్నబాబు)అన్నారు. గోకివాడలో లోవతల్లమ్మ ఆలయం వద్ద గురువారం స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేసిన సూర్యనారాయణ, ఆయన భార్య గోకివాడ సర్పంచ్ శారదలను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సూర్యనారాయణ ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దడమేగాక ఉపాధ్యాయ సంఘానికి నేతగా ఉంటూ ఉపాధ్యాయులకు ఎనలేని సేవలందజేశారని కొనియాడారు. అంతేగాక ఆయన భార్య వైఎస్సార్‌సీపీ నాయకురాలిగా, సర్పంచ్‌గా సేవలందించడం అభినందనీయమన్నారు. ఎమ్మెల్సీ రఘువర్మ మాట్లాడుతూ, సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో కీలకమైనదని, అటువంటి ఉపాధ్యాయ వృత్తికి సూర్యనారాయణ వన్నె తెచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ(తేజ), వైఎస్సార్‌సీపీ అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్, ఎంపీపీ శిరీష శ్రీనిబాబు, జెడ్పీటీసీ నాగరాజు, వైస్ ఎంపీపీ కొట్టాపు లక్ష్మీవడ్డి కాసులు, ఏపీపీఎఫ్ నాయకులు పలువురు ఉపాధ్యాయులు , పాల్గొన్నారు.

ఏపీవో ఎరకయ్యకు సత్కారం



ఏపీవో ఎరకయ్యను సత్కరిస్తున్న దృశ్యం

మునగపాక : అంకితభావంతో పనిచేసే ఉద్యోగులకు తగిన గుర్తింపు ఉంటుందని ఎంపీపీ మళ్ల జయలక్ష్మి అన్నారు. ఉపాధి హామీ పథకంలో ఏపీవోగా పనిచేస్తున్న ఎరకయ్యను ఇటీవల గణతంత్ర దినోత్సవ సందర్భంగా పురస్కారం అందుకున్న నేపథ్యంలో గురువారం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన అభివృద్ధికి సంబంధించి ఎరకయ్య గుర్తింపు తీసుకురావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పెంటకోట స్వామి సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అచ్చియ్యనాయుడు, ఏపీడీ మణికుమార్, పీఎస్‌ఎస్ పర్సన్ ఇన్‌చార్జి రామ్మోహనరావు, ఇన్‌చార్జి ఎంపీడీవో ప్రసాద్, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

రేపు గౌరీ పరమేశ్వరుల ఉత్సవం



గౌరీ పరమేశ్వరులు

మునగపాక: మునగపాక గౌరీ పరమేశ్వరుల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఏటా క్రమం తప్పకుండా ఫిబ్రవరి మొదటి శనివారం ఉత్సవాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. గ్రామస్తుల సహకారంతో ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఉత్సవ కమిటీ చైర్మన్, కార్యదర్శి పెంటకోట ఆదినారాయణ, ఆడారి అప్పలనాయుడులు తెలిపారు. ఉత్సవం రోజున తెల్లవారు 4 గంటల నుంచి ప్రత్యేక పూజలు ప్రారంభమవుతాయన్నారు. అదే రోజు రాత్రికి గ్రామంలో నేల వేషాలు అలాగే పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. ఉత్సవ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ పి.ప్రసాదరావు బందోబస్తు నిర్వహిస్తున్నారు. భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి ఉత్సవాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

ఎంపీడీవోల బాధ్యతల స్వీకారం



కె.స్వప్న పాయకరావుపేట | సత్యనారాయణ ఎస్.రాయవరం | సురేష్‌కుమార్ అచ్యుతాపురం

పాయకరావుపేట : మండల పరిషత్ అభివృద్ధి అధికారిణిగా కర్రె స్వప్న గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతవరకు ఇక్కడ ఎంపీడీవోగా విధులు నిర్వహించిన ఎ.సాంబశివరావు విజయనగరం జిల్లాకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో కాకినాడ జిల్లా నుండి కర్రె స్వప్నను ఇక్కడ ఎంపీడీవోగా నియమించారు. ఈ మేరకు స్వప్న బుధవారం బాధ్యతలు స్వీకరించి, కార్యాలయ సిబ్బందితో సమావేశమయ్యారు.

ఎస్.రాయవరం : ఎస్.రాయవరం మండల ఎంపీడీవోగా కె.సత్యనారాయణమూర్తి గురువారం బాధ్యతలు చేపట్టారు. సాధారణ బదిలీల్లో భాగంగా పని చేసి రామచంద్రమూర్తి తూర్పుగోదావరి జిల్లా బదిలీ కావడంతో ఎస్.రాయవరం మండలం ఖాళీ ఏర్పడింది. ఈ మేరకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంబాజీ పేట ఎంపీడీవో ఎస్.రాయవరం మండలం ఎంపీడీవోగా వచ్చారు. విధుల్లో చేరిన ఎంపీడీవో సత్యనారాయణమూర్తికి కార్యాలయ సిబ్బంది సాదర స్వాగతం పలికారు.

అచ్యుతాపురం : అచ్యుతాపురం ఎంపీడీవోగా సురేష్‌కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకూ ఎంపీడీవోగా విధులు నిర్వహించిన విజయలక్ష్మిని ఎన్నికల నేపథ్యంలో బదిలీ చేయగా, ఆమె స్థానంలో సురేశ్‌కుమార్ ఇక్కడకు బదిలీ అయ్యారు. ఈ మేరకు ఆయన విధుల్లో చేరారు.

ఉత్సాహంగా ఎడ్ల బళ్ల పోటీలు

యలమంచిలి: మున్సిపాలిటీ పరిధిలోని పెండిపాలంలో గురువారం ఆడారి తులసీరావు తీర్థం సందర్భంగా నిర్వహించిన ఎడ్లబళ్ల పోటీలు ఉత్సాహంగా సాగాయి. రాష్ట్ర స్థాయిలో జరిగిన ఈ పోటీలను విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్, విశాఖ పశ్చిమ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మళ్ల విజయప్రసాద్ జెండా ఊపి ప్రారంభించారు. 23 బళ్లు పాల్గొన్నాయి. ఈ పోటీల్లో జై వీరాంజనేయ (దేవరాపల్లి) ఎడ్లబండి ప్రథమ బహుమతి (రూ.30 వేలు) సాధించింది. భారతేజశ్రీ (నర్సాపురం) బండికి ద్వితీయ (రూ.25 వేలు), శ్రీఆంజనేయం బండి (కేజే పురం) తృతీయ (రూ.20 వేలు) బహుమతి లభించాయి.